పొట్టేలు సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

పొట్టేలు సినిమా నటులను సన్మానిస్తున్న మున్సిపల్‌చైర్‌పర్సన్‌ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 26: హుస్నాబాద్ వాసులు నటించిన పొట్టేలు సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని మున్సిపల్‌చైర్ పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పొట్టేలు సినిమాలో నటించిన బోనగిరి రజిత, ముక్కెర సంపత్, తాడూరి సురేశ్‌ను మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆమె సన్మానించారు. ఒకనాడు చదువుకోవడానికి ఉన్న ఇబ్బందులను కండ్లకుకట్టినట్టు పొట్టేలు సినిమాలో చూ పించడం జరిగిందన్నారు. హుస్నాబాద్‌లాంటి చైతన్యమైన ప్రాంత నుంచి సినిమా నటులుగా ఎదగడం మన ప్రాంతానికి గర్వకారణమన్నారు.మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, మాజీఎంపీపీ వెంకట్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఆర్‌ఎస్ చేయూత

మిరుదొడ్డిలో మృతుడి కుటుంబానికి బియ్యం అందజేస్తున్న తోట అంజిరెడ్డి

మిరుదొడ్డి, అక్టోబర్ 26 : మిరుదొడ్డిలో ఇటీవల పిట్ల కిష్టయ్య మృతి చెందాడు. శనివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు కాస కిష్టయ్య, గొల్ల రాములు, కుమారు, వెంకటయ్య, లచ్చగౌడ్, భూమయ్య పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

మిరుదొడ్డి, అక్టోబర్ 26 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఐకేపీ సీసీలపై ఉన్నదని ఐకేపీ డీపీఎం రాజయ్య అన్నారు. శనివారం స్త్రీ శక్తి భవన్‌లో ఐకేపీ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నదన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని రైతులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏగ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,300 మద్దతు ధర ప్రకటించిందన్నారు. ఏపీఎం దాకయ్య, సీసీలు బాల్‌రాజు, వైకుంఠం, మణెమ్మ, ప్రభాకర్, దాసు, వీవో లీడర్లు, సీఏలు పాల్గొన్నారు.

ఏరులై పారుతున్న మద్యంపై అధికారులకు ఫిర్యాదు

చేర్యాల, అక్టోబర్ 26 : పట్టణాలు, గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా ఏరులై పారుతున్నదని అధికార పార్టీకి చెందిన నాయకులు, బీసీ సంక్షేమ సమితి భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి అంబటి అంజయ్య, కాంగ్రెస్ మైనార్టీ సంఘం నాయకుడు మహ్మద్ జహీరుద్దీన్‌ఖాన్, బీసీ సెల్ నాయకుడు బండి శ్రీనివాస్‌గౌడ్ శనివారం చేర్యాలలో ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం సదరు ప్రతులను విలేకరులకు అందించారు.పట్టణంలో దాదాపు 35 బెల్ట్ షాపులు, ఒక్కో గ్రామంలో 10 నుంచి 20 షాపులు కొనసాగుతున్నాయని వాటిని వెంటనే మూసివేయాలనికోరారు.పట్టణంతో పాటు గ్రామాల్లో వేకువజామున 5 నుంచి రాత్రి 12గంటల వరకు వెలిసిన బెల్ట్‌షాపుల్లో మద్యం వ్యాపారం జోరుగా సాగుతున్నదని తెలిపారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు వెంటనే బెల్ట్‌షాపుల నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

'చలో హైదరాబాద్' విజయవంతం చేయాలి

సిద్దిపేట,అక్టోబర్26: వచ్చేనెల 5,6న తలపెట్టిన చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాముని గోపాల స్వామి కోరారు. శనివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం మాచపురం రాజనర్సు అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12,750 గ్రామపంచాయతీల్లో సుమారు 50 వేల మంది గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. గ్రామంలో తాగునీటి సరఫరా, వీధిలైట్లు హరితహారం, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనాలు, డ్రైవర్స్ ఆఫీస్ వర్క్ నిర్వహణ తదితర పనుల్లో శ్రమిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారన్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా నేటికీ ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేశ్ ,జిల్లా నాయకులు కనకయ్య, బాలరాజు, కలవ్వ పాల్గొన్నారు.

మంత్రి పొన్నంకు వినతి


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కనకరాజు

కోహెడ, అక్టోబర్ 26: కోహెడ మండలం శనిగరం ప్రాజెక్టులో చేప పిల్లలు వదలడానికి వచ్చిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శనివారం మండల మత్స్యకారులు కలిశారు. మండల కేంద్రంలో ఐదు ఎకరాల స్థలం కేటాయించి అందులో ఫంక్షన్‌హాల్, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుతారి కనకరాజు, ముదిరాజ్ మహాసభ కోహెడ మండల అధ్యక్షుడు చామంతుల రాజమల్లయ్య, ఉపాధ్యక్షుడు పిట్టల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జడగల సతీశ్, కార్యదర్శి కోనవేని కిషన్, కోశాధికారి తేలు యాదగిరి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

29న గేయ కావ్యానికి గాయకుల ఎంపిక

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 26 : నూరెళ్ల నా ఊరు గేయ కావ్యానికి ఉమ్మడి మెదక్ జిల్లా గాయకుల ఎంపిక ఈ నెల 29న సిద్దిపేటలో జరుగుతుందని కవి గాయకుడు శ్రీనివాస్ అన్నారు.సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద సంవత్సరాల పల్లె చరిత్ర మానవ జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలు, మానవీయ విలువలను చాటి చెప్పే విధంగా గాయకులను ఎంపిక చేస్తామన్నారు. నాటి యాస, భాషలు,సాహిత్యం భావితరాలకు అందించాలనే గొప్ప సంకల్పంతో గేయా గాయకుల ఎంపికకు శ్రీకారం చుట్టామన్నారు. సమావేశంలో నర్సింహులు,శ్రీనివాస్,రవి,గణేశ్,రవీందర్,దాసు, రమేశ్,రాజు,ఎల్లవ్వ,క్రాంతి పాల్గొన్నారు.

ఇందూర్ కళాశాలలో హ్యాకథాన్ వర్క్‌షాప్

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 26: సిద్దిపేట పట్టణ శివారులోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం హ్యాకథాన్ వర్క్‌షాప్‌లో భాగంగా అంతర్గత పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీపీ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి హ్యాకథాన్ ఒక వేదిక అన్నారు. ఇది సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అని రెండు ఫార్మాట్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హ్యాకథాన్ పోటీల్లో 15 జట్లు పాల్గొన్నాయని.. విజేతలకు మొదటి, ద్వితీయ బహుమతులు అందించినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ బెనర్జీ , కార్యక్రమ సమన్వయకర్త భాగ్యారెడ్డి, పీఆర్‌వో రఘు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమాచారనిధి అపార్‌పై అవగాహన

చిన్నకోడూర్, అక్టోబర్ 26: విద్యార్థుల సమాచారనిధి అపార్ పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులకు అపార్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ధ్రువీకరణ పత్రంతో పాటు విద్యా విషయ పురోగతిని డీజీ లాకర్‌లో భద్రపర్చుకునేలా ప్రభుత్వం అపార్‌ను రూపొందిస్తుందన్నారు. జాతీయ స్థాయిలో ప్రతి విద్యార్థికి జీవితకాలం ఉపయోగపడే 12 అంకెల గుర్తింపు సంఖ్య కేటాయిస్తుందన్నారు. దీని ఆధారంగా విద్యార్థుల సమగ్ర వివరాలను అపార్‌లో నమోదు చేస్తారని తెలిపారు. అధ్యాపకులు నరసింహచారి, నాగేందర్, రవి, కృష్ణ, వెంకటకృష్ణ, ప్రసాద్, సునీత, కరుణాకర్‌రెడ్డి మౌనిక, సౌమ్య, స్వామి, కనకయ్య ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల జిల్లా కమిటీ ఎన్నిక


నూతన సభ్యులను సన్మానిస్తున్న టీపీఎస్‌ఏ నేతలు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 26 : తెలంగాణ పంచాయతీ సెక్రటరీల అసోసియేషన్(టీపీఎస్‌ఏ) జిల్లా నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్, కోశాధికారిగా రాం రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎండీ. ఫహీం, ఉపాధ్యక్షులుగా రాములు, రాజు, శ్రీకాంత్, రాజమణి, జాయింట్ సెక్రటరీలుగా గణేశ్, మహేశ్, శోభ, అరుణశ్రీ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నర్సింహులు, సతీశ్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఎండీ.జహీరుద్దీన్, శ్రీనివాసరావు, విష్ణు వ్యవహరించారు.

అధ్యయన కేంద్రంగా సిద్దిపేట మున్సిపాలిటీ

మున్సిపల్ కమిషనర్ల బృందం ప్రశంస

సిద్దిపేట పట్టణంలోని 25వ వార్డులో ఇంటింటి చెత్త సేకరణను పరిశీలిస్తున్న వివిధ జిల్లాల మున్సిపల్ కమిషనర్లు

సిద్దిపేట, అక్టోబర్ 26: వినూత్నమైన కార్యక్రమాల అమలుతో సిద్దిపేట మున్సిపాలిటీ అధ్యయన కేంద్రంగా మారిందని మున్సిపల్ కమిషనర్ల బృందం ప్రశంసించింది. పర్యటనలో భాగంగా శనవారం మూడోరోజు బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ సంపత్, ధర్మపురి మున్సిపల్ కమిషనర్ గంగాధర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రాజేందర్‌కుమార్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రాజు, మెట్‌పల్లి డీఈ నాగేశ్వరరావు, కోరుట్ల ఎంఏఈ అరుణ్‌కుమార్ సిద్దిపేట పట్టణంలోని 25వ వార్డులో పర్యటించి చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. బుస్సాపూర్‌లోని రిసోర్స్ పార్కును సందర్శించి తడి చెత్తతో బయోగ్యాస్ తయారీ, బయోమైనింగ్ ఇన్సినరేటర్ నిర్వాహణను పరిశీలించారు. ఐటీసీవావ్‌ఈ ఫౌండేషన్ పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని సందర్శించి చెత్తను వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్వచ్ఛబడిలో సిద్దిపేట మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, వాటి అమలు తీరును మున్సిపల్ కమిషనర్లకు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ వివరించారు. కౌన్సిలర్లు యోగేశ్వర్, దీప్తినాగరాజు, డాక్టర్ డీఎన్ స్వామి, సెంటర్ ఇన్స్పెక్టర్ వనిత పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 26 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండలంలోని మేదినిపూర్, మాత్‌పల్లి, బొబ్బాయిపల్లి, తిప్పారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం ముగ్దూం అలీ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, పీసీసీఎస్ డైరెక్టర్లు, సీసీలు, స్పెషల్ ఆఫీసర్లు, నాయకులు పాల్గొన్నారు.

జాలపల్లిలో ..

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్26: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి అన్నారు. ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో అభ్యుదయ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సీసీ నర్సయ్య, మాజీ సర్పంచ్‌లు చొప్పరి వరలక్ష్మీసాగర్, మాజీ ఎంపీటీసీ కల్యాణీకమలాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ ధూళిమిట్ట, మద్దూరు మండల అధ్యక్షులు సాయిలు, మల్లేశం, నాయకులు సుదర్శన్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మనోహర్,గ్రామైఖ్య సంఘం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తొలిగిన ప్రతిష్టంభన


మహిళా సంఘాల సభ్యులు, రైతులతో మాట్లాడుతున్న డీపీఎం కరుణాకర్

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 26: ధూళిమిట్ట మండలంలోని లింగాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు విషయంలో కొన్ని రోజులుగా ఏర్పడిన ప్రతిష్టంభనను ఐకేపీ డీపీఎం కరుణాకర్ తొలిగించారు. శనివారం గ్రామాన్ని సందర్శించి, మహిళా సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. గ్రామంలోని వీరరాఘువుల కుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆస్థలం చదును చేసేందుకు చేసిన ఖర్చులను మహిళా సంఘాలు భరించాలని రైతులు డిమాండ్ చేసిన నేపథ్యంలో డీపీఎం రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. సమస్య పరిష్కారం కోసం త్వరలోనే జిల్లా ఉన్నతాధికారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. దీనికితోడు రైతులు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి అంశాన్ని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు హామీ ఇచ్చారు. దీంతో సమస్య పరిష్కారం కావడంతో నేడు (ఆదివారం) గ్రామంలోని వీరరాఘువులు కుంట వద్ద గ్రామస్తులు ప్రత్యేకంగా చదును చేసిన స్థలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు ఐకేపీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఏపీఎం బాబురావు, సీసీ మహేందర్, మాజీ సర్పంచ్‌లు బండి చంద్రయ్య, ముక్క కనకయ్య, సిరిమల్ల భాస్కర్, సుందరగిరి భాస్కర్, జెల్ల శ్రీనివాస్, కోడూరి వెంకటేశ్వర్లు, భూపతి పాల్గొన్నారు.

నేషనల్ హైవే అధికారుల తీరుపై అసంతృప్తి


నేషనల్‌హైవే అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్‌ఆకుల రజితావెంకన్న, కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 26: పనులు నత్తనడకన చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇలా ఎన్నిరోజులు కొద్దికొద్దిగా పనులు చేస్తారని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న నేషనల్‌హైవే అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నేషనల్‌హైవే అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంకరపోసి బీటీవేయలేదని, దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వీధిదీపాలు సైతం ఏర్పాటు చేయకపోవడంతో వాహనాలు నడిపేందుకు సైతం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఉన్నాయని, తక్షణమే పనులను వేగవంతం చేయాలని సూచించారు. రోజుల తరబడి పనులు సాగితే పట్టణ ప్రజలతో పాటు నిత్యం ప్రయాణించే వందలాది వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. పనులను వేగవంతం చేసి ప్రజల అసౌకార్యాలను తొలిగించాలని, మున్సిపల్ నుంచి ఎటువంటి సహకారం కోరినా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మున్సిపల్‌కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, నేషనల్‌హైవే డీఈఈ, ఏఈ ఉన్నారు.

కొమురవెల్లి తహసీల్దార్‌కు వినతి



కొమురవెల్లి, అక్టోబర్ 26 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్‌కుమార్ అన్నారు. శనివారం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తాడూరు విక్రమ్, సమీర్, రాఘవ, చందు, కైలాష్, సన్నీ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మిరుదొడ్డి, అక్టోబర్ 26 : సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మిరుదొడ్డి టౌన్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాలపై కలిగే అనర్థాలు, మహిళల రక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలుకలు, మహిళ రక్షణకు ప్రభుత్వం నూతన చట్టాలు తీసుకువచ్చిందన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ, లెక్చరర్లు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యం అందించని రైస్‌మిల్లుకు నోటీసులు

దుబ్బాక,అక్టోబర్26: గతేడాది వర్షాకాలానికి సంబంధించి (ప్రభుత్వానికి) బకాయి పడ్డ సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యాన్ని సకాలంలో అందించని దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మహేశ్వర రైస్‌మిల్లుకు నోటీసులు అందించారు. ఈ విషయంపై శనివారం జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి తనూజ దుబ్బాకలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. గత వానకాలంలో జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సీఎంఆర్ మిల్లింగ్‌కు తరలించగా అందులో సుమారు 99 శాతం బియ్యాన్ని రికవరీ జరిగినట్లు తెలిపారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మహేశ్వర రైస్‌మిల్లు నుంచి ప్రభుత్వానికి రావాల్సిన 55.01 ఏసీకే బియ్యంలో 38.26 ఏసీకే బియ్యాన్ని మాత్రమే అందించారని, మిగిలిన 17.65 ఏసీకే బియ్యాన్ని అందించలేదన్నారు. ఆ రైస్‌మిల్లులో ఇద్దరు భాగస్వాములు పలు కారణాలతో మృతి చెందడం, మిగిలిన భాగస్వాముల మధ్య నెలకొన్న మనస్పర్థలతో ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో బియ్యం అందించకపోవడంతో మహేశ్వర రైస్‌మిల్లులోని 10మంది భాగస్వాములకు నోటీసులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ నెల30లోపు ప్రభుత్వానికి బకాయి పడ్డ బియ్యాన్ని ఆ రైస్‌మిల్లు యజమానులు అందించకపోతే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని నోటీసు ద్వారా హెచ్చరించినట్లు తెలిపారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ మనుచౌదరి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబర్ 26: ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులకు సూచించారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించిన రైతుల గుర్తింపు, మొక్కలు, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణ, అంతర్ పంటల సాగుపై ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీ, డీఆర్డీవో అందించే ప్రోత్సాహం గురించి మొదటగా అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతుల సాగు సమస్యలను పరిష్కరించడంతో పాటు రైతుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి నెలా మండలంలోని వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్, సిబ్బంది షెడ్యూల్ రూపొందించుకొని దాని ప్రకారం రైతుల వద్దకు వెళ్లాలన్నారు. ఆయిల్‌పామ్ సాగుపై రైతు వేదికల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయాధికారి రాధిక, ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భగవాన్

హుస్నాబాద్, అక్టోబర్ 26: తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హుస్నాబాద్‌కు చెందిన గాజుల భగవాన్‌ను నియమించినట్లు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీరమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలి కులస్తులను చైతన్యం చేయడంలో, చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు అందించేందుకు భగవాన్ కృషి చేస్తారనే ఉద్దేశంతో ఆయన్ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జిగా కూడా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన అధ్యక్షుడికి భగవాన్ కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కోర్‌కమిటీ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక నిధులపై సమీక్షిస్తాం


ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీబీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వినయ్‌కుమార్

గజ్వేల్, అక్టోబర్ 26: ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక నిధులపై సమీక్షిస్తామని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్‌కుమార్, జాతీయ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో కలిసి ప్రత్యేక నిధులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన ఫలాలు అందరికీ అందేలా కమిషన్ ప్రయత్నం చేస్తున్నదని, వివక్ష, అంటరానితనం, లైంగికదాడులను నిరోధించడంతో పాటు విద్య, ఉపాధి, భూసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ప్రొఫెసర్ తడ్క యాదగిరి, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు స్మరించుకోవాలి


గజ్వేల్‌లో సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఏసీపీ పురుషోత్తంరెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 26: పోలీస్ అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఏసీపీ పురుషోత్తంరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. పోలీస్ అమరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. పోలీసుల అమరులను అనునిత్యం స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐలు సైదా, ముత్యంరాజు, మురళి, లతీఫ్, మహేందర్ రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల త్యాగాలను స్మరించాలి

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 26 : పోలీస్ అమర వీరుల త్యాగాలను అందరూ స్మరించాలని సిద్దిపేట ఏసీపీ మధు అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సిద్దిపేటలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణకు తమ ప్రాణాలను సైతం పణంగా పెడతారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి కుటుంబాలకు అండగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో సీఐలు వాసుదేవరావు,ఉపేందర్,ప్రవీణ్‌కుమార్,విద్యాసాగర్,ఎస్సై నరసింహారావు,పోలీస్ సిబ్బంది,ఆయా కళాశాల,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్, అక్టోబర్ 26: పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని ఏసీపీ సతీశ్ వాసాల అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు విజయభాస్కర్, అభిలాష్, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వెంకటనర్సయ్య, ఐలయ్య, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, రాజిరెడ్డి, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వారసులకు ఉద్యోగాలివ్వాలి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్26:వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వీఆర్ఏ వారసుల మద్దూరు మండల అధ్యక్షుడు మొగ్గం కనకయ్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వీఆర్ఏలు చేసిన పోరాటాల ఫలితంగా అప్పటి ప్రభుత్వం 81, 85 జీవోలను విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్ఏల్లో అర్హత కలిగిన వీఆర్ఏలను ప్రభుత్వం వివిధశాఖల్లో సర్దుబాటు చేసిందని, ఇంకా 3,797మందికి ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా15 నెలలుగా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు వెంటనే ఉద్యోగ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు.

హుస్నాబాద్ సర్కారు దవాఖాన పనితీరు మారాలి

హుస్నాబాద్, అక్టోబర్ 26: 'మంత్రి పొన్నం ప్రభాకర్ గారూ...హుస్నాబాద్‌లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్యం కేంద్రం పనితీరును మార్చండి' అంటూ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ విజ్ఞప్తి చేశారు. శనివారం దవాఖానను సందర్శించిన ఆయన దవాఖానలో వైద్యుల పనితీరు, సౌకర్యాల కల్పనపై అక్కడి అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజూ 300లకు పైగా ఓపీ ఉంటే కేవలం ఇద్దరు డాక్టర్లు మాత్రమే వైద్య పరీక్షలు చేస్తున్నారని, మిగతా వైద్యులు ఎక్కడికి పోయారో ఎవరికీ తెలియదన్నారు. ఈ విషయంపై వివరణ అడుగుదామంటే సూపరింటెండెంట్ డాక్టర్ రమేశ్‌రెడ్డి కూడా విధులకు హాజరు కాలేదని తెలిపారు. విధులకు హాజరైన వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ శివకుమార్ ఇక్కడి వైద్యులు కాకున్నా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారని, ఇక్కడ పోసింగ్ ఉన్న వైద్యులు ఎటువెళ్లారని ప్రశ్నించారు. జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ నిర్లక్ష్యం వల్లనే సూపరింటెండెంట్, వైద్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే వైద్యుల పనితీరును మెరుగుపర్చడంతో పాటు సౌకర్యాలు మెరుగుపర్చేలా మంత్రి పొన్నం, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, లేనిచో ప్రజా ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

బీఆర్‌ఎస్ చేర్యాల సోషల్ మీడియా అధ్యక్షుడిగా కిరణ్

చేర్యాల, అక్టోబర్ 26 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ చేర్యాల సోషల్ మీడియా అధ్యక్షుడిగా మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన బంగారిగళ్ల కిరణ్‌ను బీఆర్‌ఎస్ మండల కమిటీ ప్రకటించింది.సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియామకమైన కిరణ్ శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందుతో పాటు పలువురు నాయకులకు కిరణ్ ధన్యవాదాలు తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

చేర్యాల, అక్టోబర్ 26 : పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఆదివారం చేర్యాల పోలీస్‌శాఖ, వివేకానంద టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు సీఐ శ్రీను తెలిపారు.ఉదయం 10గంటలకు ప్రారంభమయే శిబిరంలో రక్తదానం చేయాలనుకునే దాతలు తరలిరావాలని ఆయన కోరారు.

రోయింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించిన అభిజిత్



హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 26: ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన నేషనల్ రోయింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో హుస్నాబాద్‌కు చెందిన కాశబోయిన అభిజిత్‌యాదవ్ సిల్వర్ మెడల్ సాధించాడు. హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ స్కూల్‌లో టెన్త్ చదువుతున్న అభిజిత్ గతేడాది హుస్సేన్‌సాగర్‌లో నిర్వహించిన అండర్ 13పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. ఉత్తరప్రదేశ్‌లో ఈనెల 24వతేదీ నుంచి జరుగుతున్న జాతీయ సబ్‌జూనియర్ రోయింగ్ అండర్ 15పోటీలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. రోయింగ్ పోటీల్లో ప్రతిభకబర్చిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు కాశబోయిన లలితామురళీ కుమారుడు అభిజిత్ యాదవ్‌ను పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

దుబ్బాకలో వ్యక్తి అదృశ్యం


భూమయ్య(ఫైల్)

దుబ్బాక,అక్టోబర్26: టీ తాగేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను శనివారం దుబ్బాక పోలీసులు వివరించారు. దుబ్బాక పట్టణానికి చెందిన బెల్లె భూమయ్య (50) కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నెల 17న ఉదయం టీ తాగేందుకు హోటల్‌కు వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతడి భార్య నర్సవ్వ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంగరాజు తెలిపారు.

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే



హుస్నాబాద్, అక్టోబర్ 26: హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే జరిగింది. కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు పాత విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థుల ఆటపాటలు, నాటికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ విజయగిరి భిక్షపతి మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు క్రాంతి, జ్యోతి, వివేకానంద, ఆస్మిత, యామిని, రాకేశ్, చందు, అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు అభినందనల వెల్లువ



సిద్దిపేట టౌన్,అక్టోబర్ 26 : ఏపీలోని అరకు వ్యాలీలో ఎనిమిది రోజుల పాటు జరిగిన ఆలిండియా ఎన్‌సీసీ ట్రెక్కింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు వేణు,తుల్జా రాం,తిరుపతిని ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత శనివారం అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కేర్ టెకర్ కృష్ణయ్య,వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి,అధ్యాపకులు గోపాల సుదర్శనం,మధుసూదన్, సులేమాన్ అహ్మద్,రాజవర్ధన్ పాల్గొన్నారు.